
# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే నా ప్రధాన కర్తవ్యం



2 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 14, ఏప్రిల్ 2024




# శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- అధికారులు, సిబ్బంది సమన్వయముతో పనిచేయాలి
- భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగవద్దు.
- మండపానికి వెళ్లడానికి రూట్ మ్యాప్ తో అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి..
- వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేకమైనటువంటి వీల్ చైర్స్ తో వాలంటరీ సర్వీస్...
- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల...



2 లో..

భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)- ఈనెల 17, 18వ తేదీన భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల వేడుకలను తిలకించడానికి పొరుగు రాష్ట్రాల నుండి  భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు, త్రాగునీరు, ప్రత్యేక వసతి తో పాటు కళ్యాణ మండపం వద్ద సెక్టార్ల ఏర్పాట్లు సోమవారం సాయంత్రం వరకు పూర్తి కావాలని, విధులకు కేటాయించిన సిబ్బంది 16వ తేదీ ఉదయం 8 గంటల వరకు వారి వారి ప్రదేశాలలో సిద్ధంగా ఉండాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులకు ఆదేశించారు.శనివారం  భద్రాచలంలో భద్రాద్రి రామయ్య పెళ్లి కార్యక్రమాలకు సంబంధించి న ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు.

డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో

## నిషేధిత గంజాయి దహనం



2 లో..

కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్) - జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో నమోదైన 55 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 3,723 కేజీల నిషేధిత గంజాయిని  హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం  దహనం చేయడం జరిగింది.

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి

## ఎవరైనాసరే గెలిపించాలి

- ప్రతి కార్యకర్తకు తగిన స్థానం కల్పిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



3 లో..

## మా సారు నెలలో నాలుగు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తాడు



2 లో..

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు

# పాచికలు పన్నుతున్న కబ్జాదారులు

- అధికారులు యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు చేపట్టాలి.
- బాలాజీ నగర్ ఎంపీటీసీ దాస్యం ప్రమోద్ కుమార్.







2 లో..

# శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామనవమి పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు కళ్యాణ మండపానికి నేరుగా రావడానికి భక్తులకు రూట్ మ్యాప్ కొలిచే విధంగా ఫ్లెక్సీలు రూట్ మ్యాప్‌లు ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులు కళ్యాణమండపంలోకి వెళ్లడానికి ఏర్పాటు చేసిన సెక్టార్లలో ప్రత్యేక అధికారులను నియమించినందున వారు ఉదయం ఎనిమిది గంటల వరకు వారి కేటాయించిన ప్రదేశాలలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే ప్రతి సెక్టార్‌కు ఇద్దరు శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, అలాగే వాహనాలు పార్కింగ్ చేయడానికి వీఐపీలకు ప్రజలకు వేరువేరుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ ప్రదేశాలలో మంచినీరు, టాయిలెట్లు మెడికల్ కి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా పోలీసు, సమాచారశాఖ, మెడికల్ సంబంధించిన స్టాల్స్, హెల్ప్ డేస్కులు సంబంధించిన బ్యానర్లు ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలము కావడంతో భక్తులు విశ్రాంతి తీసుకోవడానికి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, అలాగే 25 లొకేషన్ ల నుండి వికలాంగులకు వృద్ధులకు ప్రత్యేక వాలంటీర్స్ ద్వారా వీల్ చైర్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తులు గోదావరిలోకి స్నానానికి వెళ్ళినప్పుడు ఎక్కువ లోతుకి వెళ్లకుండా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా మైకులు ద్వారా సమాచారం అందిస్తూ ఉండాలని అన్నారు. ఐటిసి , మిషన్ భగీరథ , స్వచ్ఛంద సంస్థల ద్వారా భక్తులకు సమయానుకూలంగా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, మెడికల్ క్యాంపు ల ద్వారా ఓఆర్ఎస్ పాకెట్లు, మందులు సరఫరా చేయాలని అన్నారు. గోదావరి ప్రాంతానికి వెళ్లలేని భక్తుల కొరకు తాత్కాలికంగా 200 పంపులు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ఎస్ఈ కి ఆదేశించారు. ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే సంబంధిత మెడికల్ సిబ్బంది వైద్య పరీక్షలు చేయడానికి కళ్యాణం జరుగు ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌ను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. భక్తులు సేదాతీరడానికి ప్రత్యేకమైన కుడళ్ళలో చలువ పందిళ్ళను ఏర్పాటు చేయాలని, అక్కడ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందించడానికి సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. కళ్యాణ మండపం భక్తులు అధికంగా ఉన్న ప్రదేశాలలో ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా చెత్తను తొలగించాలని ఈవో గ్రామపంచాయతీకి ఆదేశించారు.అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలంలోని భక్తులు సెద తీరే ప్రాంతాలలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో తప్పనిసరిగా ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఉచిత తలంబ్రాలు కౌంటర్లు 120, ప్రసాదం కౌంటర్లు 60 ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సమాచారం అందించడానికి 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కళ్యాణము పట్టాభిషేకము తిలకించి స్వామివారిని దర్శించుకొని కళ్యాణ తలంబ్రాలు ప్రసాదము తీసుకొని సురక్షితంగా వారి ప్రాంతాలకు తిరిగి వెళ్ళడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, అధికారులు సిబ్బంది సమన్వయంతో భద్రాద్రి రామయ్య పెళ్లి తిరు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో రమాదేవి, ఆర్డిఓ దామోదర్ రావు, డి ఆర్ డి ఓ విద్యా చందన ,ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ తిరుమలేష్, డిఎం హెచ్ఓ శిరీష, ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్, ఎస్ డి సి సుమా, డి ఏ ఓ బాబురావు, తాసిల్దార్ శ్రీనివాస్, జిపిఈఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మా సారు నెలలో నాలుగు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తాడు




-గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని నాగారం మండల పరిషత్ పాఠశాలను ఆ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మండల విద్యాశాఖ అధికారి పెండేకట్ల కృష్ణయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు తాళం వేసి ఉండడంతో విద్యార్థులు పాఠశాల బయట ఆడుకుంటూ కనిపించారు. వారి వద్దకు వెళ్లి వివరాలు అడగగా మా సారు బడికి సరిగా రావడం లేదు నెలకు నాలుగు రోజులు మాత్రమే బడికి వస్తాడు మధ్యాహ్నం భోజనం కూడా పెట్టడం లేదని విద్యార్థులు తెలిపారు. పాఠశాల ప్రారంభం అయిన నాటినుండి అడపాదడపా నెలకు నాలుగు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తాడని ఆ సమయంలో కూడా సమయపాలన పాటించడని ఉదయం 11 గంటలకు వచ్చి మూడు గంటలకు వెళ్ళిపోతాడు అని విద్యార్థులు తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం సర్కారు బడుల్లో డ్రాపౌట్లు తగ్గించి విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్న భోజనం అమలు చేస్తుండగా ఈ ఉపాధ్యాయుడి నిర్లక్ష్యంతో మద్యాహ్న భోజనం అబాసు పాలైంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకుండానే నకిలీ బిల్లులు తయారుచేసి నగదు కాచేశాడని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే ఉపాధ్యాయుడిని తొలగించి తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని వారు వేడుకున్నారు. విదుల పట్ల నిర్లక్ష్యంపై ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్ అందించామని, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి తదుపరి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ పెండెకట్ల క్రిష్టయ్య తెలిపారు.

# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో నిషేధిత గంజాయి దహనం



జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు, సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్‌ల ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ లో తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దగ్ధం చేయడం జరిగిందని తెలియజేసారు. దగ్ధం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా రూ 9 కోట్ల 31 లక్షలు ఉంటుందని తెలిపారు.కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రెహమాన్,సతీష్ కుమార్ , డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఆర్ఐలు,సీఐలు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు పాచికలు పన్నుతున్న కబ్జాదారులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఆజాద్ నగర్ లోని 603 సర్వే నెంబర్ లోని స్మశాన వాటికి దగ్గర గల ఎకరం పాతిక కుంటల స్థలాన్ని బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ భర్త పాయం ఆంజనేయులు, పొడుగు రాంబాబు మల్లేశులు కబ్జా చేసేందుకు పాచికలు పన్నుతున్నారని ఇల్లందు మండల మాజీ ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ, బాలాజీ నగర్ ఎంపిటిసి దాస్యం ప్రమోద్ కుమార్, బాలాజీ నగర్ కో ఆప్షన్ నెంబర్ నిమ్మల రాములు తెలిపారు. శనివారం ఆజాద్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాస్యం ప్రమోద్ కుమార్ నిమ్మల రాములు మాట్లాడుతూ బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఆజాద్ నగర్ లోని సుమారు రూ 60 లక్షల విలువ చేసే ఎకరం పాతిక కుంటల స్థలాన్ని ఆక్రమించేందుకు ఇటీవల పాయం ఆంజనేయులు, పొడుగు రాంబాబు,మల్లేశులు ప్రోక్లైన్ తెప్పించి రాత్రికి రాత్రే అట్టి భూమిని చదును చేయించారని ఇదేమిటని అడిగిన వారిని బెదిరించుతో కోర్టు పరంగా మాకు అయిందని ఆదివాసులమైన మాకే చెందుతుందని నాన్ ట్రైబుకు చెందదని మాట్లాడవద్దని దౌర్జన్యం చేస్తున్నారని వారు వాపోయారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణ కోసం ప్రయత్నిస్తే ఇది ఫారెస్ట్ రెవెన్యూ భూములకు చెందిందని ఇక్కడ ఇళ్లు నిర్మాణం చేపట్టరాదని ఈ స్థలాన్ని పార్కుకు లేక పల్లె ప్రగతికి కేటాయించుకోవాలని ఫారెస్ట్ అధికారులు తెలిపినట్టు వారి పేర్కొన్నారు. ఫారెస్ట్ అధికారులు ఈ భూమిలో మంచినీటి కోసం వేసిన బోరును సైతం కబ్జా దారులు పెకిలించి వేశారని వారు తెలిపారు. గతంలో ఈ భూమిలో బాలాజీ నగర్ గ్రామపంచాయతీ బిల్డింగ్ కోసం అధికారులు ప్రయత్నిస్తే ఇక్కడ కట్టకూడదని ఇదివరకు ఎమ్మార్వో కేటాయించిన భూమిలోనే జిపి బిల్డింగ్ నిర్మించాలని అడ్డుకోవడంతో అక్కడనుండి జిపి బిల్డింగ్ నిర్మాణం ఆగిపోయిందని అన్నారు. గతంలో ఈ భూమిని ఆక్రమించుకునేందుకు కబ్జా దారులు ప్రయత్నిస్తే చుట్టుపక్కల వారి ఫిర్యాదు పై పోలీస్ స్టేషన్లో కేసులు సైతం నమోదయాయని, మళ్లీ ఈ ఎకరంబావ్ భూమిపై కబ్జాదారులు కన్నేసి పిసా చట్టమంటూ ఆదివాసీలమంటూ ప్రభుత్వ భూమిని కొల్లగొట్టేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. బాలాజీ నగర్ లో 80% అన్ని కులాల వారు ఉన్నారని, ట్రైబల్స్ కేవలం 20 శాతం మంది ఉన్నారని అయినప్పటికీ ఆదివాసీలమంటూ పైన తెలిపిన వారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు కుటిల ప్రయత్నాలను చేస్తున్నారని, ఇది ఏమిటని అడిగిన వారిపై కేసు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎకరం బావు ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ బిల్డింగులు గాని, క్రీడా ప్రాంగణం గానీ, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు



అధికారులను,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఈసం పార్వతి, ఈసం లక్ష్మి, ఆర్ కోటయ్య, పిచ్చమ్మ,మురళి,నాగరాజు బుర్ర ముచ్చి, ఎదల పల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**-నేను కబ్జా చేయడం అబద్ధం - పాయం ఆంజనేయులు.**

బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఆజాద్ నగర్ లోని ఆరు వందల మూడు సర్వే నెంబర్లు గల ఎకరంబావ్ ప్రభుత్వ స్థలాన్ని తాను ఆక్రమించుకున్నానని ఎంపీటీసీ ప్రమోద్ కుమార్ ఆరోపించడం పచ్చి అబద్ధమని, ఆ స్థలానికి తనకు సంబంధం లేదని బాలాజీ నగర్ సర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి భర్త పాయం ఆంజనేయులు వివరణ ఇచ్చారు. పొడుగు రాంబాబు అనే ఆదివాసి తనకు కోర్టు ద్వారా ఈ స్థలం లభించిందని పేర్కొని ఆ స్థలంపై హక్కులు ఉన్నట్టుగా మాట్లాడుతూ స్థలాన్ని చదును చేయించా డని తెలిపారు. ఆ స్థలంపై చెత్త ఉంటే తాను చెత్త వేసే ట్రాక్టర్లో వేయించాను తప్ప మరేమీ లేదన్నారు. బోరు అంతకుముందే విరిగి ఉందని తెలిపారు. విషయము తెలుసుకోకుండా తనపై ఆరోపణలు చేయడం ప్రమోదుకు తగదని ఆయన పేర్కొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనాసరే గెలిపించాలి



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనాసరే చిత్తశుద్ధితో పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం పర్యటనలో భాగంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ నిర్ణయానికి కట్టుబడి క్రమశిక్షణతో గాంధీ కుటుంబానికి విధేయత చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలనీ పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. మిషన్ భగీరథ పేరుతో గత ప్రభుత్వం రూ 47 వేల కోట్ల నిధులు వృధా చేసిందన్నారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గంలోని ఐదు మండలలు చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం పట్టణం, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలలా వారిగా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆవిధంగా ప్రతిఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో చిత్తశుద్ధితో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన స్థానం కల్పిస్తామని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు కొత్వాల శ్రీనివాస్ రావు తుళ్లూరు బ్రహ్మయ్య,తూము చౌదరి,ఆళ్ల మురళి,పెద్ద బాబు,చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ, బాల



ప్రసాద్, సుందర్లాల్ కోరి, ఐఎన్టియుసి నాయకులు ఎండి రజాక్, పితాంబరం, విప్లవ రెడ్డి, సోమిరెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్,కిరణ్, విజేందర్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే నా ప్రధాన కర్తవ్యం

**- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా**
**- అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**









**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)** – ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే తన ప్రధాన కర్తవ్యమని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా తుంగారం గ్రామపంచాయతీ టేకుల బంజర గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అక్కడే ఉన్న మహిళా భక్తులు ఎమ్మెల్యేలకు ఆప్యాయంగా వారు తింటున్న అన్న ప్రసాదాన్ని ఆయనకు తినిపించారు. అనంతరం టేకుల బంజర గ్రామానికి చెందిన గుగులోత్ వీర్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుంకర బంజర గ్రామంలో ఇటీవల మరణించిన ఇస్లావత్ బద్రి నివాసానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రేపల్లెవాడ గ్రామానికి చెందిన చిమట నాగేశ్వరరావు కుమార్తె వివాహం ఇటీవల నిర్వహించగా వారి ఇంటికి వెళ్లి నూతన వధువును ఆశీర్వదించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన చిమట రోశయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు. అనంతరం చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్ మాతృమూర్తి శుక్రవారం అకాల మరణం చెందారు. ఆ విషయం తెలుసుకున్న ఆయన సురేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకంతో అత్యధిక మెజార్టీ ఇచ్చి నన్ను ఆశీర్వదించారన్నారు. వారి నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి కుటుంబానికి అందించడమే నా ప్రధాన కర్తవ్యం అన్నారు. అలాగే తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయకులను, కార్యకర్తలను, కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బానోత్ పార్వతి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల సీనియర్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, ఉప్పతల ఏడుకొండలు, నల్లమోతు రమణ, కేశబోయిన నరసింహారావు, ఎస్ కె ఇమ్రాన్, వసీం, రెడ్డిపోగు సురేష్, అంతటి రామకృష్ణ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విస్తృత సమావేశం విజయవంతం చేయండి..

**–మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 15న మండలంలో నిర్వహించే బిఆర్ఎస్ విస్తృత సమావేశంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఈనెల 15 సోమవారం సాయంత్రం 5 గంటలకు పెంట్లం బీరయ్య ఆలయ ఎదురు ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ మండల విస్తృత సమావేశం నిర్వహించబడుతుందని, ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరావు, రాజ్యసభ సభ్యులు (ఎంపీ) వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, అచ్చున రామకృష్ణ, వీరబోయిన అప్పారావు, పానుగంటి రాఘవులు, పర్సా మాధవరావు, చల్లా రాంబాబు, పెద్దగౌండ్ల పుల్లారావు, వడ్డేపల్లి వెంకటేశ్వరరావు, తిరునహరి రంగారావు, బోయినపల్లి గోపీనాథ్, వాడే రాంబాబు, కృష్ణ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ బాలాజీ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మర్రిగూడెం గ్రామస్తులు మద్ది వీరస్వామి కుటుంబీకులు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## బిజెపి జిల్లా గిరిజన మోర్ఛా ఉపాధ్యక్షుడిగా గుగులోతు రాజేష్ నాయక్

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – చంద్రుగొండ మండలం టేకుల బంజర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకులు గుగులోత్ రాజేష్ నాయక్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.వి రంగా కిరణ్ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు బోడ సురేందర్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుగులోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి పార్టీకి విశ్వాసంగా పనిచేయడం జరిగిందన్నారు. తన పై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర, జిల్లా, మండల, నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అందర్నీ కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజల పక్షాన పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, మండల బీజేవైఎం అధ్యక్షులు భూక్యా రాంపండు, తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా వినాయకుడి విగ్రహం ప్రతిష్టాపన





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు సత్యనారాయణపురంలో అవార్డు కౌన్సిలర్ వారరవి ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభోపేతంగా శనివారం జరిగింది. ఐదుగురు బ్రాహ్మణుల వేదమంత్రోచ్చారణల మధ్య ఉసుకేస్తే రాలని భక్తజనం సందోహం మధ్య ఎలాంటి విఘ్నాలు జరగరాదని వినాయకుడి విగ్రహం ఉంటే ఆ ఊరికి కీడు కలగదని భావించే భక్త జనం వినాయకుడి విగ్రహా ప్రతిష్ఠాపనకు ఎండ వేడిమిలో సైతం లెక్కచేయకుండా భక్తజనులు అశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎఫ్ టి యు,ఏఐకెఎంఎస్ డిమాండ్.**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ 600 ల వేతనం ఇవ్వాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కుసారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఇల్లందు మండలం రొంపేడులో జరిగిన ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల సంయుక్త సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని,మజ్జిగ ప్యాకెట్లను ఇవ్వాలని, వైద్య సదుపాయం కల్పించాలని,ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి వర్తింపజేయాలని, 200రోజులు పని కల్పించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను, ప్రయాణ చార్జీలను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారంకై జిల్లావ్యాప్తంగా జరిగే దశల వారి ఆందోళన కార్యక్రమంలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు గౌని నాగేశ్వరరావు,డి. ప్రసాద్,మోత్కూరి మల్లికార్జునరావు,బి. వెంకటమ్మ, నరాటి వెంకన్న, యాసారపు వెంకన్న, తొగర సామెల్, కుంజ కృష్ణ, జక్కుల రాంబాబు, కోరం సీతారాములు, బచ్చలి సారన్న, పూనెం రంగన్న, బొగ్గారపు సంగయ్య, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో దళారుల చేతిలో నష్టపోతున్న రైతులు

**-బిజెపి మండల అధ్యక్షులు సాయి శ్రీను**



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)-ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు సాయి శ్రీను అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు సమయంలో దళారులు సిండికేట్గా మారడంతో ధర సరిగా రాక తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ధాన్యం కొనుగోలు చేసే వ్యక్తులు ఎలాంటి లైసెన్స్ లేకుండా అమాయక రైతులను ఆసరా చేసుకుని తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి కోట్లు గడిస్తున్నారని, సిండికేట్గా మారి ఈ వ్యాపారం చేస్తూ చేతివాటం చూపుతున్న దళారులను సంబంధిత అధికారులు గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పంటను విక్రయించుకునేలా సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలోజరుగుతున్న అవినీతి పై చర్యలు చేపట్టాలి

**-అధికారులకు వినతిపత్రం అందజేసిన సామాజిక కార్యకర్త బాబురావు**

**-సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ పా**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) - మణుగూరు ఏరియా సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో జరుగుతున్న అవినీతిపై సింగరేణి విజిలెన్స్ విభాగం స్పందించాలని కాంట్రాక్టు రద్దు చేసి స్థానికులకు నిర్వాసితులకు న్యాయం చేయాలని స్థానిక సామాజిక కార్యకర్త కర్నే బాబురావు శనివారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డైరెక్టర్ పా ఎన్వికె శ్రీనివాస్, జిఎం సెక్యూరిటీ రంగనాథ్ దీక్షితులుకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ కి అనుబంధంగా ఉన్న ప్రవేట్ టెండర్ మురళి మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత,స్థానిక నిరుద్యోగులకు రకరకాల పరుగు పందాలు పెట్టి వారికి ఉపాధి ఆశ చూపి వారిని మోసం చేసి ఒక్కో పోస్టు రూ లక్ష నుండి రూ 1లక్ష 50వేలు వరకు ఇతరులకు స్థానికేతరులకు అమ్ముకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమే మణుగూరు ఏరియా యాజమాన్యానికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశానని , సమాచార హక్కు చట్టం కింద సంబంధిత సమాచారాన్ని కూడా కోరానని తెలిపారు. నేరుగా మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ ని కలిసి ఫిర్యాదు చేసిన నేటికీ ఫలితం లేదని , మణుగూరు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్రేక్షక పాత్ర అని అసలు పట్టించుకోలేదన్నారు.ఒక సెక్యూరిటీనే కాదు అనేకమంది సివిల్ కాంట్రాక్టర్లు కూడా అవినీతికి పాల్పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక ప్రధాన కార్మిక సంఘాలు కూడా నిర్వాసితులకు స్థానికులకు ఉపాధి విషయంలో స్పందించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి ప్రవేట్ సెక్యూరిటీలో జరుగుతున్న అవినీతిని నివారించాలని సింగరేణి లో అన్ని ప్రైవేట్ పనులు నిర్వాసితులకు స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా 80% స్థానికులకు ఉపాధి కల్పించాలని, సిఎండి బలరాం సర్క్యులర్ అమలు చేసేలా మణుగూరు ఏరియా జి ఎం కి తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. వెంటనే స్పందించిన డైరెక్టర్ పా శ్రీనివాస్ మణుగూరు ఏరియా జిఎం తో ఫోన్లో మాట్లాడి నిర్వాసితులకు స్థానికులకు న్యాయం జరిగేలా చూడాలని అవినీతిపై విచారణ జరిపించి తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టాలని ఇతర ఉపాధి పనులలో కూడా నిర్వాసితులకు స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చూడాలని ఆదేశించడం పట్ల ఆయన డైరెక్టర్ పా కి కృతజ్ఞతలు తెలిపారు.

### లక్కినేని ని సన్మానించిన పట్టణ ఆర్యవైశ్య మహాసభ సంఘం



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)- నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం .ఎస్ .ఆర్ .రవిచంద్ర ని పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారనాగేష్, ప్రధాన కార్యదర్శి జూలూరు ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇరువురిని శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సంఘం సభ్యులైన మేడా గణేష్ ,ధారా రమేష్ పల్లపోతు ప్రేమ్ సాయి డి .ఎస్ .ఎస్ .వి.ఎం .కే .బాబు, వారణాసి గిరి, కొదమూరు సత్యనారాయణ(సూర్యా ప్యాలెస్), తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - నేడు చంద్రుగొండ మండలంలో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని. విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు తెలిపారు. శనివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. 11 కెవి చంద్రుగొండ లైన్ నందు మరమ్మత్తుల నిమిత్తం చంద్రుగొండ, అయ్యన్నపాలెం, గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున గ్రామ ప్రజలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘ ఎన్నికల బరిలో భాస్కరరావు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- కొద్దిరోజుల్లో జరగనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికల బరిలో నిలిచేందుకు స్థానిక హరిహర క్షేత్రం మాజీ చైర్మన్ కొప్పు రావూరి భాస్కరరావు సిద్ధమవుతున్నారు. ఇందుకుగాను ఇల్లందు ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, యువజన సంఘం, మహిళా సంఘాల అధ్యక్షులు అందరికీ పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ తనను ఆశీర్వదించాలని కోరుతున్నారు.గత కొన్నేళ్లుగా ఇల్లందులో ఆర్యవైశ్య సమాజానికి తనవంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఎంతోమంది పేదవారికి ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఒక అపురూపమైన శ్రీ హరి హర క్షేత్రం దేవాలయాన్ని ఎంతో వైభోగంగా తీర్చిదిద్దారు. జిల్లాలో, రాష్ట్రంలో పక్క రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్య సంఘం పెద్దలతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. భాస్కరరావు మాట ఇచ్చారంటే అది ఎంత కష్టమయినదైనా నెరవేర్చేందుకు కృషి చేసే విషయం అందరికీ తెలుసు. తాను చేసిన అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా నేడు ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేయాలని అనుకుంటున్నరు కాబట్టి ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నారు.అంతేకాకుండా పక్క మండలాలలో ఉన్నటువంటి మండల అధ్యక్షులతో మాట్లాడడం జరిగిందనీ, వారి పూర్తి సంపూర్ణమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆర్యవైశ్య ఓటరులందరూ మద్దతు తెలిపితే ఆర్థికంగా సంఘానికి తోడ్పడుతూ అహర్నిశలు కష్టపడతానని తెలియజేస్తున్నారు.

## పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బిఆర్ఎస్ మండల యువజన నాయకులు, జెన్ని రాజశేఖర్ , సుజాత దంపతులు కుమార్తె ఇందు పుష్పలంకరణ వేడుకలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి పినపాక మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు హాజరై అక్షింతలు వేసి చిన్నారి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పాలేరుకు ఇద్దరు పీఏలు... కొత్త చరవాణి

## రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం

## పాలేరు నా సొంతిల్లు.. కంటికి రెప్పలా కాపాడుకుంటా..!

## వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో

## సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు

## అందుకోసం ప్రత్యేక చరవాణి ఏర్పాటు

## పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి





**సూర్య బ్యూరో/కూసుమంచి మేజర్ న్యూస్:**

"పాలేరు నా సొంతిల్లు... కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది.... ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా. ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు.

**ఆ వివరాలు మంత్రి మాటల్లోనే....**

పాలేరు ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ... పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను.... అంటూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 13 ఖమ్మం నగరం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా 52 డివిజన్ లో కొప్పుల లక్ష్మీ నరసింహారావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు140 బూత్ అధ్యక్షులు ఆలేటి రవితేజ,178 బర్ల రవి బాబు 173 బూత్ సిరపంగి నాగరాజు 188 బూత్ దాసరి సాయి కమల్ 177 బోరే రాజు టూ టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పాల్వాయి రాజేష్, టూ టౌన్ ఎస్టీమోర్చా అధ్యక్షులు తేజావత్ రాము, పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, జనరల్ సెక్రెటరీ మహేందర్ సింగ్, సీనియర్ నాయకులు దాసరి మధుసూదన్ రావు, కార్యకర్తలు రాధిక, వనజ, మహేశ్వరి, కవిత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాకు చదువుకోవాలనే కోరిక ఉన్నా చదవలేక పోయా...

## డిగ్రీ డిస్ కంటిన్యూ చేశా...నామ నాగేశ్వరరావు పాత స్మృతులు





**ముదిగొండ, మేజర్ న్యూస్:**

తనకు బాగా చదువుకోవాలని కోరిక ఉన్నా చదవలేక పోయానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆవేదనగా చెప్పారు. అందుకే తాను చదువుకోలేక పోయినా, ఇప్పటి తరం పిల్లలు ఆర్థిక సమస్యల వల్ల వారి చదువు ఆగిపోవద్దనే ఉన్నతాశయంతో తాను ఎందరో విద్యార్థుల చదువుకు తాను ఆర్థిక సహాయం అందిస్తున్నానని నామ పేర్కొన్నారు. శనివారం

మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో నామ పాల్గొని ప్రసంగించారు. నామ పార్లమెంటు గ్రంథాలయం ఛైర్మన్ గా దాన్ని బాగా తీర్చిదిద్దారని, దేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతులతో కూడిన పుస్తకాలను రప్పించి పార్లమెంటు లైబ్రరీలో అందుబాటులో ఉంచారని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. తాము నామ ఆహ్వానం మేర ఢిల్లీ వెళ్లి నామ గారు పార్లమెంటు లైబ్రరీని అభివృద్ధి చేసిన వైనాన్ని తాము స్వయంగా చూశామని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు.

**నేను గొడ్లకు పోవాల్సి వచ్చింది...**

"నేను డిగ్రీ డిస్ కంటిన్యూ చేశాను, డిగ్రీ చేయలే... ఇంటర్ మీడియెట్ పాసయ్యాను. అంతే మా నాన్న చెప్పిండు మా నాన్న రైతు. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, ఒకరు గొడ్ల జీతగాడు ఉంటాడు ప్రతీ సంవత్సరం 8వతరగతి పాసైనప్పుడు నాకు 19 సంవత్సరాలే. బాలశిక్ష కూడా చదివినా, రెండు సంవత్సరాలు రెండేసి తరగతులు పాసయ్యాను. తర్వాత 5వ సంవత్సరం తీసుకుపోయి గవర్నమెంట్ స్కూలులో వేసింద్రు...నా ఖర్మ కాలి ఆ సంవత్సరం గొడ్ల జీతగాడు దొరకలా. నీవు గొడ్లకు పోవాల్సిందే అని మా నాన్న చెప్పిండు.,అంతే నాన్న వాక్కు వేదవాక్కు. వయసు 13 సంవత్సరాలు 20, 25 ఎకరాల భూమి ఉంది కాని గొడ్ల జీతగాడు దొరకలా...గొడ్లకాడికి వెళ్లాను. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, మధ్యతరగతి కుటుంబం ఇబ్బందేమీ లేదు కానీ గొడ్లకు వెళ్లడం మొదలు పెట్టినా....బీడు భూములు అక్కడ చేసేదేమీ లేదు...ఒక రోజు ఆలోచించి 11 సంవత్సరాలకే ఇంట్లో నాన్నకు చెప్పకుండా ఇంట్లో నుంచి పారిపోయాను. చదవాలని కోరిక ఉన్నా చదవలేక పోయినా అదొక చరిత్ర...అలా కష్టపడి ఉన్నత స్థానానికి ఎదిగాను. నా జీవిత చరిత్ర ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం కావాలి" అని నామ నాగేశ్వరరావు వివరించారు.

**ఓటర్లు కాంగ్రెస్ పాలకులను నిలదీయాలి**

"మీరు ఓటర్లను అడగండి రైతుబంధు 15వేల రూపాయలు ఇచ్చి ఓటు అడుగు అని కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నామ కార్యకర్తలకు సూచించారు. కల్యాణ లక్ష్మీ తులం బంగారం అడగండి గ్యారంటీల మీద అడగండి ఏ బూత్ ఆ బూత్ బూత్ కమిటీ, గ్రామ నాయకులు ఓటర్ల వద్దకు వెళ్లి గ్యారంటీలను అమలు చేయలేదని సర్కారు గురించి వివరించి చెప్పాలని నామ నాగేశ్వరరావు ఉద్వేగంగా కార్యకర్తలను ఉద్దేశించి కోరారు. కేసీఆర్ గారికి అండగా ఉండాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తల బలంతో ఖమ్మం జిల్లా చరిత్రను తిరగరాయాలని నామ కార్యకర్తలను కోరారు.

**జాతీయ రహదారులను నిర్మించా...**

ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో నేను పార్లమెంటుకు వెళ్లా, నేను ఖమ్మం జిల్లా అభివృద్ధి గురించి, తెలంగాణ గురించి తాను ఆలోచిస్తానని నామ చెప్పారు. తాను ఎంపీ కాకముందు ఖమ్మం జిల్లాలో ఒక్క హైవే లేదని, కానీ తాను ఎంపీ అయ్యాక తాను రాసిన లేఖలు, పార్లమెంటులో చేసిన పోరాటంతోనే జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి పోరాడి జాతీయ రహదారులను నిర్మించానని నామ పేర్కొన్నారు.

ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ, జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంకా మల్లయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, అనంతరెడ్డి, ఎర్ర వెంకన్న, తోట ధర్మ, కొమ్మూరి స్వాతి, వీరారెడ్డి, భిక్షం, కోడే బాబు, పర్సా సీతారామయ్య, పంది శ్రీను, రాజా సహ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 13, సూర్య న్యూస్**

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులు నందు పట్టుబడిన ఒక ఆటో, మూడు ద్విచక్ర వాహనాలను 15వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సత్తుపల్లి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడునని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. వేలంపాట నందు పాల్గొనదలచిన వారు వాహన అప్సెట్ ప్రైస్ నందు 50 శాతం డిపాజిట్ గా చెల్లించవలెనని ,వాహనాలను వేలంపాటలో పొందిన వారు అదే రోజున మొత్తం జిఎస్టి 18 శాతం తో చెల్లించవలెనని లేనియెడల డిపాజిట్ తిరిగి చెల్లించబడదని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన జడ్పీటీసీ మాలోత్ ప్రియాంక

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రఘునాథపాలెం మండలం జడ్పిటిసి మాలోత్ ప్రియాంక బి.ఆర్.ఎస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ నగర పార్టీ అధ్యక్షులు జావేద్ , సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్ రావు , కార్పొరేటర్లు మల్లీదు జగన్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు సైదులు , దిరిశాల చిన్న వెంకటేశ్వరావు , తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## విందు ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం





**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరాలో ని తల్లాడ రోడ్డులో వే బ్రిడ్జి పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన విందు ఫ్యామిలీ రెస్టారెంట్ ను రెస్టారెంట్ నిర్వాహకులు చెరుకూరు వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు ఈ సందర్భంగా రెస్టారెంట్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు వెంకటేశ్వరరావు గోపి మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు అనుగుణంగా పసందైన వంటకాలను అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరీ చలపతిరావు వర్తక సంఘం ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు రామకృష్ణ మిట్టపల్లి కిరణ్ విజయ్ రామకృష్ణ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## భార్యపై రోకలిబండతో దాడి చేసిన భర్త...

### అర్ధరాత్రి సమయంలో అతికిరాతకంగా కొట్టి చంపాలని భావించిన భర్త....

### భార్యపై అనుమానంతోనే ఘాతుకానికి పాల్పడినట్లు ఒప్పుకున్న నిందితుడు....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

తన భార్య వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందనే అనుమానం తో కట్టుకున్న భార్యను కడతేర్చాలని అనుకున్నాడో భర్త. చింతకాని మండలం పరిధిలోని బసవపురం గ్రామంలో చోటుచేసుకున్న యదార్ధ గాద... బసవపురం గ్రామానికి చెందిన రసపుత్ర ముత్తారావు కు కూసుమచ్చి మండలం ముత్యాల గూడెం గ్రామానికి చెందిన లలిత అనే యువతీతో 2012న వివాహం జరిగింది వీరికి ఇద్దరు కుమారులు ప్రశాంతం సాగిపోతున్న వీరి వైవాహిక జీవితంలో అనుమానం అనే పెనుభూతం వివాదాలకు దారి తీసింది. ముత్తారావు వృత్తిరీత్యా లారీ డ్రైవర్ గా జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో తన భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తుందని తెలిసి కొంతకాలంగా తనను అనుమానిస్తూ ఉండేవాడు అనుమానం కారణంగా గత కొంతకాలంగా వారిద్దరి మధ్య గొడవలు జరుగుతుండేవి రోజురోజుకు అనుమానం పెరిగిపోవడంతో ఎలాగైనా తనని చంపేయాలని నిర్ధారించుకున్న ముత్తారావు శుక్రవారం రాత్రి గ్రామస్తులంతా గాఢంగా నిద్రిస్తున్న సమయంలో భార్యతో ఘర్షణకు దిగుతాడు ఈ క్రమంలో ఇద్దరికీ మాట మాట పెరిగి సహనం కోల్పోయిన ముత్తారావు లలిత తలపై రోకలిబండతో బలంగా కొట్టడంతో ఆమె స్రుహ తప్పి పడిపోయి ఉండగా లలిత చనిపోయింది అని నిర్ధారించుకున్న ముత్తారావు గ్రామంలో ఉన్న తన కులస్తులకు తెలియజేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు విగతజీవిగా పడి ఉన్న లలిత ను చూడగా కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నట్లు



గమనించి 108 వాహనానికి సమాచారం ఇవ్వగా ఆమెను ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో నగరంలోని కిమ్స్ ప్రైవేటు హాస్పిటల్ నందు వైద్య చికిత్సలు చేస్తున్నారని ఆమె కుటుంబ సభ్యులు తెలియచేశారు. అర్ధరాత్రి సమయంలో విషయం తెలుసుకున్న చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగోల్ మీరా సంఘటనా స్థలానికి వెళ్లి ముత్తారావును అదుపులోకి తీసుకొని గాయాలతో ఉన్న లలితను ఆసుపత్రికి తరలించారు. లలిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగుల్ మీరా అన్నారు.





## జిల్లా ప్రజలంతా బాగుండాలని భగవంతుడిని మనసారా కోరుకున్నా...

### బిఆర్ యస్ అభ్యర్థి నామ... ఖానాపురం స్వయంభూ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు





**ఖమ్మం, సూర్య బ్యూరో 13 (ఏప్రిల్) :**

"ఏ కార్యక్రమం మొదలు పెట్టినా దేవుడి పూజలతో ఆరంభిస్తాం. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలి, యుపీహెచ్ కాలనీలో కొలువైన స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వరస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేర వచ్చి పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని ఖమ్మం సిట్టింగ్ ఎంపీ, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖానాపురం స్వయంభూ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నామ ప్రత్యేక పూజలు చేశారు. భగవంతుడి ఆశీస్సులుంటే మనం అన్ని రంగాల్లోనూ ముందుకు పోవచ్చునని నామ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలంతా బాగుండాలని భగవంతుడిని మనస్పూర్తిగా కోరుకున్నానని ఆయన చెప్పారు. భగవంతుడితోపాటు ఖమ్మం జిల్లా ప్రజలు, అక్కా, చెల్లెళ్లు, అన్నదమ్ముల ఆశీస్సులు నాకుండాలని నామ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతాంగం, అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , నగర మేయర్ నీరజ , డీసీసీబీ మాజీ చైర్మన్



కూరాకుల నాగభూషణం ,సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ , కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి , ఆలయ పాలకవర్గ చైర్మన్ బొల్లి కొమరయ్య సహా తదితరులు ఉన్నారు.

## మధిర మండల పరిధిలో వడదెబ్బ పై అవగాహన

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని అనేక గ్రామంలో దెందుకూరు పిహెచ్సి డాక్టర్ పృధ్విరాజ్ ఆధ్వర్యంలో ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య వైద్య బృందంతో కలిసి తొండ్లగోపవరం తొర్లపాడు, ఖమ్మంపాడు, చిలుకురు, దెందుకురు, దేశినేనిపాలెం, మహాదేవపురం, మడుపల్లి మధిర టౌన్ లో ఆయా ప్రాంతల్లో ప్రజలుకు ఉపాధిహామీకూలీ లుకు వడ దెబ్బ గురించి సంపూర్ణ గా అవగాహన పరచి %శీతీం% పాకిట్స్ పంచారు.ఈ వేసవిలో పనికి వెళ్ళే వారు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు.అత్యవరమైతే మధ్యాహ్నం





సమయంలో గొడుగు, టోపి, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని,తరుచుగా మంచినీళ్ల త్రగాలని, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, తెలిపారు. ఇంట్లో దొరికే మజ్జిగ,నిమ్మరసం, తీసుకోవాలి , అత్యవసమైతే ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య పారా మెడికల్ సిబ్బంది సనప గోవింద్ సుబ్బలక్ష్మి కౌసెల్య అంకల్ వంగూరి విజయకుమారి భారతి. లక్ష్మి డి లీలా సునీలా రాణి నాగమణి రాజేశ్వరి బి ఆరుణా జె విజయలక్ష్మి విజయకుమారి నాగమని బస్తీ. పల్లె దావా ఖానా వైద్య సిబ్బంది డా హేమ లత జాహ్నవి ఐశ్వర్య వెంకట లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్ నాగేశ్వరావు ఆయా ప్రాంత జిపి సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఐకేపీ సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## బడి పై మమకారం.. విద్యార్థులకు ఉపకారం



50,000 ను విరాళంగా ఇచ్చిన పూర్వ విద్యార్థి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది పాఠశాలల్లే.అందుకే గుడికి చేసే ఉపకారం కంటే బడికి చేసే సాయం మిన్న అంటారు.అటువంటి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఉపయోగపడే పనుల కోసం దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తూ ఉంటారు.కోట్ల సంపాదన ఉన్నా కొందరికే దానగుణం ఉంటుంది.కొందరు దాతలు,పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు తాము సంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని పాఠశాలలకు విరాళంగా అందించి తాము చదువుకున్న పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి సహకరిస్తు ఉంటారు.మరికొందరు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచడానికి నగదు ప్రోత్సాహకాలు అందించి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ఉంటారు.మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన కూరపాటి సత్యనారాయణ(యూ.ఎస్.ఏ) చిన్నతనంలో తను చదువుకున్న పాఠశాలలో గత సంవత్సర ప్రమోషన్లలో ఖాళీ అయిన గణితం ఉపాధ్యాయ పోస్టుకు వాలంటీర్ను నియమించడమే కాకుండా వారి జీతభత్యం కోసం 50 వేల రూపాయల నగదును ఆయన తల్లిదండ్రులు కూరపాటి కోటంరాజు,సీతారావమ్మ పేర్ల మీద ఖమ్మం జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి కి అందజేశారు. అనంతరం ఝాన్సీ రాణి మాట్లాడుతూ చదువ విలువ తెలిసిన వాళ్ళు ఉన్నత శిఖరాలకు చేరిన తాము పుట్టిన ఊరిని,చదువుకున్న బడిని మర్చిపోకుండా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం సంతోషకరమని ఆమె అని అన్నారు.కూరపాటి రంగరాజు మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో కూడా పాఠశాల అవసరాలకు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తామని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అదుపు తప్పి కారు బోల్తా...

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరువు కట్ట మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి డివైండర్ ను డీకొట్టి పొలాలలో పల్టీకొట్టింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఖమ్మం నుంచి కోదాడ వైపు వెళ్తున్న కారు కు నేలకొండపల్లి సమీపం లో కట్టలమ్మ చెరువు వద్ద ప్రమాదం జరిగింది.తొలుత చెరువు మూలమలుపు వద్ద డివైండర్ ను ఢీకొట్టి పొలాలలో పల్టీ కొట్టుకుంటూ దూసుకెళ్లింది. చివరకు పంట కాలువ లో కారు ఇరుక్కుంది.కాగా అందులో ప్రయాణిస్తున్న వారి వివరాలు తెలియాల్సి ఉంది.చికిత్స కోసం నేరుగా ఖమ్మం తరలివెళ్లినట్లు



సమాచారం.

# ప్రమాదవశాత్తు వరిగడ్డి 450 దిండ్లు దగ్ధం

**పక్కన పూరి గుడిసె కు తప్పిన ప్రమాదం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రమాదవశాత్తు వరి గడ్డి కి నిప్పు అంటుకుని బుగ్గిపాలైంది. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని మంద్రాజుపల్లి గ్రామానికి చెందిన యర్రపు శ్రీనివాసరావు అనే రైతు కు చెందిన 450 వరి గడ్డి దిండ్లు కు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. స్థానికులు గమనించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు.వీదురు గాలులు వీస్తుండటంతో మంటలు బలంగా వీస్తున్నాయి.దీంతో వారి ప్రయత్నం ఫలించలేదు. సమాచారం మేరకు నేలకొండపల్లి నుంచి ఫైరింజన్ వచ్చి మంటలను అర్పింది.మంటలు వ్యాపించకుండా జెసీబీ తో గడ్డి దిండ్లు ను పక్కకు పడేసి నీళ్లు చల్లారు.గడ్డి వాము పక్కనే పెద్దిరాజు



బుర్రయ్య అనే నిరుపేద కు - చెందిన పూరి గుడిసే ఉంది. మంటలు వ్యాపిస్తుండటంతో ఫైరింజన్ సిబ్బంది పూరి గుడిసె ను పూర్తి గా నీటితో తడిపారు. లేనిపక్షంలో ప్రమాదం జరిగేదని స్థానికులు పేర్కొన్నారు. రైతుకు 50 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## వైభవంగా వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

**సత్తుపల్లి టౌన్, సూర్య న్యూస్**

జవహర్ నగర్ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అనంతరం నిర్వహించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి శాంతి కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన నారాయణ సేవ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నియోజకవర్గ తాసిల్దారుల సమావేశం

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 13, సూర్య న్యూస్**

తహాసిల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్, ఏ ఆర్ ఓ డి. మధుసూదన్ నాయక్ నియోజకవర్గ తహసీల్దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు రాజకీయ పార్టీలు తమ సమావేశాలకు ర్యాలీలకు సంబంధించిన అనుమతుల కోసం రెండు రోజులు ముందుగానే మీసేవ సువిధ హోటల్ యందు దరఖాస్తు చేసుకోవాలని పోలింగ్ స్టేషన్లలో ఉండాల్సిన కనీస సదుపాయాలు కొత్త ఓటర్ల నమోదు పోలింగ్ శాతం తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటర్ల సర్వే విషయాల గురించి సమీక్ష జరిపారు. అనంతరం గంగారం వద్ద ఏర్పాటుచేసిన బోర్డర్ పోస్టులను సందర్శించి సిబ్బందితో చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె.యోగేశ్వరరావు తాసిల్దార్ సత్తుపల్లి, ఎంఏ రాజు తాసిల్దార్ వేంసూరు,



జి ప్రతాప్ తాసిల్దార్ పెనుబల్లి, పి సాంబశివుడు తాసిల్దార్ కల్లూరు, వి రవికుమార్ తాసిల్దార్ తల్లాడ లు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు అభయ వెంకటేశ్వర స్వామి ఆలయ సందర్శన

**ఖమ్మం సూర్య)మేజర్ న్యూస్):**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం నగరం ఖానాపురం హవేలిలో కొలువైన స్వయంభు అభయ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి శనివారం ఉదయం ఖమ్మం ఖానాపురం హవేలి యుపీహెచ్ కాలనీలో నెలకొన్న శ్రీవెంకటేశ్వర స్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మధులకు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకుని తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితులు ఆశీర్వచనాలు పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీలు వద్దిరాజు,నామ, ఎమ్మెల్సీ తాతా మధుల వెంట నగర మేయర్ నీరజ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం,సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.



## ప్రమాద భాధితుడ్ని పరామర్శించిన సిపిఐ నాయకులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బొట్టు రవి ఇటీవల ప్రమాదానికి గురై ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం రవిని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు పరామర్శించి, ఆరోగ్య వివరాల అడిగి తెలుసుకున్నారు. రవిని పరామర్శించిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, యంగల గిరి, సాగర్ తదితరులున్నారు.

## యాదవ సంఘానికి వీర నాగులు సేవలు చిరస్మరణీయం



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన శతకోటి వీరనాగులు యాదవ్ కామేపల్లి మండలంలో యాదవ సంఘాన్ని ఐక్యంగా ముందుండి నడిపించడంలో ఆయన సేవలు చిరస్మరణీయమని జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్. మేకల మల్లీ బాబు యాదవ్.మరియుజిల్లా యాదవ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవులు పేర్కొన్నారు. ఈరోజు ముచ్చర్లలో జరిగిన వీర నాగులు యాదవ్ సంతాప సభలో వారు యాదవ సంఘం తరఫున వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం. ఖమ్మం కార్పొరేటర్ పగడాల నాగరాజు యాదవ్. బండారు ప్రభాకర్ యాదవ్ ఇల్లందు మండల యాదవ సంఘం అధ్యక్షులు పి ఉపేందర్ యాదవ్.ఇమ్మడి రామనాథం యాదవ్. పాల్గొన్నారు.

## ఆర్ టీ సీ బస్ స్టాండ్ లో మజ్జిగ వితరణ :

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (13) :**

పట్టణానికి చెందిన సంపసాల. అశోక్ జ్ఞాపకార్థం వారి తండ్రి ముత్తారావు, బాబాయి వెంకట కృష్ణ, శనివారం బస్టాండులో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ వితరణ చేశారు. బస్టాండ్లో 60 రోజుల మధ్య పంపిణీ కార్యక్రమంలో భాగంగా 12 వ ,రోజు సంపసాల అశోక్ జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ చేశారు. భానుడి భగభగ లకు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి, వారి దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల పలువురు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినందుకు సంపసాల వెంకట కృష్ణ కి, వారి కుటుంబ సభ్యులకు ప్రయాణికుల తరఫున, టీం సత్తుపల్లి తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కండాక్టర్ కిన్నెర ఆనంద్, శ్రీను పరిగడుపు కృష్ణ (సిగ్మా ల్యాబ్ టెక్నీషియన్) , బీ వీ (ఆర్టిస్ట్) , వెంకట్, సాదిక్, ప్రయాణికులు విరివిగా పాల్గొన్నారు.



# ఇది మా సామ్రాజ్యం










**మేమే రాజులం,మేమే మంత్రులం...?**

**స్వయం ప్రకటిత రాజ్యంలా ,నిత్యానంద స్వామిలా ..?**

**ప్రజలు పైకి పోయినా మాకు పన్లేదు.మేము సంతోషంగా ఉంటే చాలు**

**గ్రామస్థులకు నో పునరావాసం**

**శైలో బంకర్ వస్తుందని తెలిసే, స్థల మార్పిడి**

**ప్రజలకు దుమ్ము,అధికారులకు సొమ్ము**

**నల్లని దిబ్బగా మారుతున్న కిష్టారం**

**వరుస కథనాలు వస్తున్నా పనులు ఆపని వైనం**

**ప్రతికల్లో కథనాలతో సింగరేణి**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇది మా సామ్రాజ్యం ఇక్కడ మేమే మంత్రులం,మేమే రాజులం అనేలా ఉంది సత్తుపల్లిలో గల సింగరేణి అధికారుల తీరు.

### స్వయం ప్రకటిత రాజ్యంలా...?

సింగరేణి అంటే ఎదో నిత్యానంద స్వామి ప్రకటించిన కైలాశ గిరి రాజ్యంలా ఊహించు కుంటుంది సింగరేణి యాజమాన్యం. తెలంగాణ రాష్ట్రం అమలు చేసే చట్టాలు మాకు చుట్టాలు కావని,వాటికి మేము అర్హులం కాదు అనేలా ఇక్కడి సింగరేణి అధికారుల తీరుందని ప్రజలు మండి పడుతున్నారు.సింగరేణి అధికారులు సైతం ప్రజల మాటలు నీటి మూటలు కాదని,అవే అక్షర సత్యాలు అనేలా రైతుల నుండి భూములు కొనుగోలు చేశాం అది సింగరేణి భూమి, మాకు అనుమతులేమిటి అనేలా ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు.

### అప్రకటిత రాజ్యంలో అక్రమ నిర్మాణాలు

కిష్టారం పంచాయితీ పరిదిలో నిర్మాణంలో ఉన్న జిఎం కార్యాలయం,శైలో బంకర్ , అధికారుల క్వార్టర్స్ నిర్మాణం,అనుమతులేని బ్రిక్స్ ఇండస్ట్రీస్, అనుమతులు లేని బోర్లు ఇలా చెప్పుకుంటూ పోతే సవాలక్ష అనుమతులు లేని పనులు,సంవత్సరాలు గడుస్తున్నా పంచాయితీకి రాని పైసా. అక్రమ నిర్మాణాలతో ప్రజల ప్రాణాలు గాల్లోకి సింగరేణి సిగలో గత కొంత కాలం క్రితం ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన శైలో బంకర్ నుండి వస్తున్న దుమ్ము,దూళితో కిష్టారం గ్రామంలో సుమారు 400 మంద శ్వాస కోశ సమస్యతో ప్రాణాలు పోగోట్టుకున్నారని ప్రజలు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు.

### ఒకనాడు ఆదర్శ పంచాయితీ

సింగరేణి ప్రారంభం కాక ముందు కిష్టారం గ్రామ పంచాయితీ జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయితీ పచ్చని చెట్లు,పైర్లు, రుచికరమైన భూగర్భ జలాలు,అహ్లాదకరమైన రోడ్లు, హైవేపై తల ఎత్తుకున్న కిష్టారం సింగరేణి ప్రభావంతో క్యాన్సర్ పేషెంట్‌లా మారి చావుకు దగ్గరైందని, గ్రామాన్ని అప్పగిస్తాం మాకు పునరావాసం కల్పించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సింగరేణి యాజమాన్యానికి చీమ కుట్టినట్టు కూడా లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు.

### శైలో బంకర్ సమాచారంతో జాగ్రత్త పడ్డ అధికారులు

సింగరేణి అధికారుల క్వార్టర్స్ నిర్మాణం కిష్టారం గ్రామ సరిహద్దులో గల బి.ఈ.డి కళాశాల పక్కన్న నిర్మించాలని ముందుగా అనుకున్నారని, అందుకు స్థల సేకరణ కోసం గ్రామ సభ నిర్వహించి ఎకరాకు రైతులకు రూ.20లక్షలు ఇచ్చేందుకు కూడా యాజమాన్యం అంగీకారం తెలిపారని, రహస్యంగా శైలో బంకర్ నిర్మాణ విషయం తెలియటంతో దుమ్ము,దూళి అధికారుల క్వార్టర్స్ వైపు వస్తుందని, కుటుంబాలకు ఆరోగ్య సమస్యలు వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని నిర్ధారించుకుని అప్పటికప్పుడు స్థల మార్పిడి చేశారని,ఆ సమయంలో రైతులు కూడా అభ్యంతరం వ్యక్తం చేశారని గ్రామస్థులు తెలపటం విశేషం. ప్రజల ప్రాణాలు పోయినా పర్వాలేదు . మేము , మా కుటుంబాలు క్షేమంగా ఉంటే చాలు అనేలా సింగరేణి యాజమాన్యం వ్యవహరించటం పలు అనుమానాలకు దారి తీస్తుంది.

### పనులు ఆపని వైనం

గత కొన్ని రోజులుగా అక్రమ,అనుమతులు లేని నిర్మాణాలపై పత్రికలు ,వివిధ వార్తా చానళ్ళు వరుస కథనాలు ప్రచురిస్తున్నా సింగరేణి యాజమాన్యానికి కాని,అటు పంచాయితి అధికారులకు కాని చీమ కుట్టినట్లు కూడా లేదని,పనులు ఆపక పోగా వేగవంతం చేస్తున్నారని ప్రజలు పంచాయితీ,సింగరేణి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### చైర్మన్ పేరు తెలియని కె.పి.సి

55 ఎకరాలలో , రూ.50 కోట్లతో, సుమారు 90 అధికారుల క్వార్టర్స్ నిర్మాణం చేపడుతున్న కె.పి.సి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ మాత్రం ఏమి ఎరుగని నంగనాచిలా వ్యవహరిస్తుంది. పెద్ద,పెద్ద యంత్రాలు, బిహార్,చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి కూలీలను తెప్పించి, ఆపీస్ సిబ్బంది,సైట్ మేనేజర్ , సెక్యూరిటీ సిబ్బంది, వాహానాలు అన్నీ ఉన్నా, కంపెనీ చైర్మన్ పేరు అడిగితే మాత్రం తెలియదని చెప్పి తప్పించుకుంటుంది. అంత పెద్ద కంపెనీ చైర్మన్ పేరు చెప్పకూడని తప్పు ఆ కంపెనీ ఏమి చేసిందని ప్రజలు అడుగుతున్నారు.

### ఆగ్రహం వ్యక్తం చేసిన ఎం.ఎల్.ఏ, కలెక్టర్

గత కొన్ని రోజులుగా పత్రికల్లో వస్తున్న కథనాలకు స్థానిక శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ సింగరేణి యాజమన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారని ,తక్షణమే సరైన పత్రాలను చూపించి, పంచాయితీకి చెల్లించాల్సిన పన్నులు నయా పైసాతో సహా చెల్లించాలని, కిష్టారం గ్రామస్థుల సమస్యలను పరిష్కరించకుండా కొత్త సమస్యలు సృష్టించటమేమిటని,చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తామంటే కుదరదని హెచ్చరించినట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.అదేవిధంగా కలెక్టర్ కూడా అనుమతులు ఎందుకు తీసుకోలేదు, భవన నిర్మాణాలు పూర్తవుతున్న స్థానిక పంచాయితీ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారు, పంచాయితీకి రావాల్సిన పన్నుల వసూలులో నిర్లక్ష్యం వహించిన అధికారుల ఆరా తీస్తున్నట్లు సమాచారం.



కిష్టారం ఉప సర్పంచ్ కొల్లపనేని ధనుంజయ్



విద్యా కమిటి చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు : చెట్టుమాల ఈశ్వర్ కిష్టారం

### తహాశీల్దార్ వివరణ

కిష్టారంలో నిర్మిస్తున్న అధికారుల క్వార్టర్స్ నిర్మాణం అనుమతుల విషయంలో స్థానిక తహాశీల్దార్ ను వివరణ కోరగా తమకు నాళా కన్వర్షన్ సంబందించి సింగరేణి సంస్థ నుండి ఎటువంటి ధరఖాస్తు అందలేదన్నారు.

### ఎంపిడిఓ వివరణ

కిష్టారంలో నిర్మిస్తున్న అధికారుల క్వార్టర్స్ నిర్మాణం అనుమతుల విషయంలో స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారిని వివరణ కోరగా తమకు అనుమతులు కోరుతూ సింగరేణి సంస్థ నుండి ఎటువంటి ధర ఖాస్తులు అందలేద న్నారు. సింగరేణి ఏ.జి.ఎం వివరణ కొరగా చరవాణిలో సంప్రదించగా పోన్ లిఫ్ట్ చెయ్యలేదు.

# కూరగాయల మార్కెట్ లో తాండ్ర వినీల రావు ప్రచారం





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ప్రచార పర్వంలో దూసుకుపోతున్న ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం కోసం వారి సతీమణి వినీల రావు రంగంలోకి దిగారు. ఖమ్మం పట్టణంలో ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. టూ టౌన్ లోని 50వ డివిజన్ పరిధిలో ఉన్న కూరగాయల మార్కెట్ లో శనివారం ఉదయం వినీల రావు తమ చిన్న కుమారుడు వినయ్ రావు, టూ టౌన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మహీందర్ సింగ్ రాజ్ పుత్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. కూరగాయల వ్యాపారులను, ప్రజలను కలిసి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న తన భర్త తాండ్ర వినోద్ రావుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.భారత్ ను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడో సారి అధికారంలోకి రావడానికి, వారు సంకల్పించిన 400 సీట్లు కూటమికి లభించేందుకు సహకరించాలని వినీల రావు కోరారు. వినోద్ రావు కి ఓటు వేస్తే మోడీకి వేసినట్లేనని ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి అథ్లెట్ అయిన వినయ్ రావు కూడా వ్యాపారులను, అక్కడకు వచ్చిన యువకులను కలిసి బీజేపీ కరపత్రాలు పంచిపెట్టి, కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. "ఖమ్మంలో ఇంటింటి ప్రచారంలో వస్తున్న ప్రజా స్పందన చాలా బాగుంది. మెజారిటీ ఓటర్లు బహిరంగంగా మోడీ కే తమ ఓటని చెబుతున్నారన్నారు.మోడీ పథకాలు సామాన్య ప్రజలకు అందాయి. ఈ సారి ఖమ్మంలో కమలమే నన్న నమ్మకం ఇంకా పెరిగింది," అని వినీల రావు చెప్పారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, భద్రాచలం ప్రభారి సన్నే ఉదయ్ ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ శాసనాల సాయిరాంలతో పాటు సీనియర్ నాయకులు మేకల నాగేందర్, దాసరి మధు, ఈశ్వర ప్రగడ లలిత, నక్క రవి గౌడ్, ఫణి కుమారి, రజని రెడ్డి, నీలిమ, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, కృష్ణ చారి, నటరాజ్, కళ్యాణ్, అనిత ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

# వియన్ఆర్ డైరీ ఆద్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

## ప్రారంభించిన ట్రాఫిక్ ఏసీపీ శ్రీ నివాసులు



**ఖమ్మం సూర్య బ్యూరో..**

నగరంలో కొద్దిరోజులుగా ఎండ తీవ్రత అధిక మవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీసులకు ఉపశమనం కల్పించేందుకు వివన్ఆర్ డైరీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వేళల్లో మజ్జిగ అందించే కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. రోజుకి 100 మజ్జిగ ప్యాకెట్లు చొప్పున నెల రోజులు పాటు ట్రాఫిక్ సిబ్బందికి అందజేసేందుకు సమాజిక దృక్పథంతో ముందుకు వచ్చిన వివన్ఆర్ డైరీ చెందిన బి.లింగరాజు, కమలకర్, నరసింహారావు లను ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

# పేదలకు సహాయం చేయడంలో ఉన్న తృప్తి మరి ఎందులోనూ ఉండదు..



**దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్)** – మండలపరిధిలోని పూసుకుంట, కట్కూరు, కొత్తూరు మారుమూల అటవీ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలకు సుమారు 210 కుటుంబాలకు ఈ వేసవి కాలంలో సరైన పనులు లేక, సరైన జీవనాధారం లేకుండా ఎంతగానో ఇబ్బంది గురి అవుతున్నారు. ముఖ్యంగా గిరిజన, మారుమూల ఆదివాసీ గూడేలలోని ప్రజలు అడవిని నమ్ముకొని బ్రతుకుతూ ఉంటారు. వేసవిలో ఆకలికి అల్లాడుతున్న పరిస్థితిని గమనించి, సర్వే చేసిన హైదరబాద్ కు చెందిన స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తక్షణ సహాయం కింద నిత్య అవసరాలు బియ్యం, గోధుమ పిండి, పప్పు, నూనె, పసుపు, కారం, ఉప్పు నెలకు సరిపడా వస్తువులను ఉచితముగా అందజేశారు. హైదరబాద్ నుండి ఈ మారుమూల ప్రాంతాలను చెనుకోవడానికి వాగులు,వంకలు, కొండలు దాటుకుంటూ ప్రయాణం చేయడం కష్టమైన విషయం అయినప్పటికీ ఈ పేద ప్రజలకు అవసరమైన వస్తువులను అందించడం చాలా తృప్తిని, సంతోషాన్ని కలిగించిందని, ఈ సంతోషం ముందు ఇంతటి ఎండ, వేడి, కష్టమైన ప్రయాణం కూడా మంచి అనుభూతిని కలిగించిందని సంస్థ డైరెక్టర్ కోడి సుధమనుడు తెలియచేశారు. స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం కూడా మేము చేసే సహాయ సహకార కార్యక్రమాల ద్వారా పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపడానికే కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ డైరెక్టర్ కోడి సుదమనుడు ప్రోగ్రాం డైరెక్టర్ టి.సైలాష్ పాల్, స్థానిక పాస్టర్ మడివి ఎలీషా, వి.ఏసుబాబు పాల్గొన్నారు.

## కళావరోహణ కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయండి

**– వేదపండితులు కామవరపు విజయ మారుతి శర్మ**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 15న కళావరోహణ కార్యక్రమము దమ్మపేట ప్రముఖ సిద్ధాంతి డాక్టర్ బ్రహ్మ శ్రీ విజయ మారుతి శర్మ పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి ఉత్సవ విగ్రహాలు భిన్నమైనవి కొత్త విగ్రహాలు పోయించడానికి ముందుగా కళావరోహణ కార్యక్రమము 15వ తేది ఉదయము 8.24 గంటలకు నిర్వహించన్నుట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమమును పాల్వంచ సంపత్ కుమార్ బ్రహ్మత్వంలో నిర్వహించబడునని భక్తులందరూ పాల్గొని స్వామి వార్లను అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– 10 సంవత్సరాలు నింపుకొని 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న టీఎస్ యుటిఎఫ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి బాయ్స్ పాల్వంచ ప్రిన్సిపల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ నిరంతరం ఉపాధ్యాయుల హక్కులకై పోరాడుతూ, వారి బాధ్యతలను గుర్తు చేస్తూ ఉపాధ్యాయ సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిస్తున్న సంఘం టిఎస్ యుటిఎఫ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ గురుకులాలు విభాగం రాష్ట్ర కార్యదర్శి కత్తి శాంసన్ తో పాటు కే దేవి శ్రీ, ఆర్ కృష్ణ, పీ పుల్లారెడ్డి,హాకే కరుణాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రామ భక్తులకు ఉచిత వైద్య శిబిరం





అశ్వారావుపేట రూరల్, (మేజర్‌న్యూస్)–భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని తిలకిచేందుకు పాదయాత్రగా వెళ్తున్న రామభక్తులకు అశ్వారావుపేట మెడికల్ అసోసియషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక భద్రాచలం రోడ్డులోని ఊట్లపల్లి వద్ద గల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, లక్ష్మణరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**భక్తులకు అన్నదానం:**

భద్రాచలంకు కాలినడక వెళ్తున్న భక్తులకు స్థానిక ఊట్లపల్లి రోడ్‌లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద రామదండు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమందిగా వెళ్తున్న భక్తులకు సేవా సమితి సభ్యులు భోజన వసతి ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరికి భోజనం చేసి వెళ్ళమన్నారు. అదే విధంగా వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్‌లు, బిస్కెట్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. వందలాదిగా తరలివెళ్తున్న రామ భక్తులతో రహదారి రామనామ స్మరణతో మారుమ్రోగింది.



## సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలిగా వాసర్ల నాగమణి




కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన సామాజిక సేవకురాలు వాసర్ల నాగమణి ని నియమిస్తూ జాతీయ అధ్యక్షురాలు సుష్మా రారియన్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం జరిగిన కార్యక్రమంలో నియమకపు ఉత్తర్వులు, సంస్థ ఐడి కార్డును అందుకున్న నాగమణి మాట్లాడారు. మహిళా సాధికారత కోసం గత రోండు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు, పోరాటాలు చేసిన తనకు సఖీ జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం ఇంక తన బాధ్యతను పెంచిందని, మహిళా సాధికారత కోసం, ఆపదలో ఉన్న మహిళలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి రక్షణ కల్పించేందుకు సంస్థ ద్వారా కృషి చేస్తామని, బాల్య వివాహాలు అరికట్టాడం కోసం మారుమూల గ్రామాల్లో సైతం సంస్థ ద్వారా ప్రచార కార్యక్రమలు నిర్వహిస్తామని, మహిళలు కు ఏలాంటి కష్టాలు కలిగిన అన్ని వేళల్లో అండగా ఉంటామని నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోడెం. సీతా కూమారి, జిల్లా కార్యదర్శి కోదురుపాక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## మా సారు నెలలో నాలుగు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తాడు

–గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని నాగారం మండల పరిషత్ పాఠశాలను ఆ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మండల విద్యాశాఖ అధికారి పెండేకట్ల కృష్ణయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు తాళం వేసి ఉండడంతో విద్యార్థులు పాఠశాల బయట ఆడుకుంటూ కనిపించారు. వారి వద్దకు వెళ్లి వివరాలు అడగగా మా సారు బడికి సరిగా రావడం లేదు నెలకు నాలుగు రోజులు మాత్రమే బడికి వస్తాడు మధ్యాహ్నం భోజనం కూడా పెట్టడం లేదని విద్యార్థులు తెలిపారు. పాఠశాల ప్రారంభం అయిన నాటినుండి అడపాదడపా నెలకు నాలుగు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తాడని ఆ సమయంలో కూడా సమయపాలన పాటించడని ఉదయం 11 గంటలకు వచ్చి మూడు గంటలకు వెళ్ళిపోతాడు అని విద్యార్థులు తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం సర్కారు బడుల్లో డ్రాపౌట్లు తగ్గించి విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తుండగా ఈ ఉపాధ్యాయుడి నిర్లక్ష్యంతో మధ్యాహ్న భోజనం అబాసు పాలైంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకుండానే నకిలీ బిల్లులు తయారుచేసి నగదు కాచేశాడని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే ఉపాధ్యాయుడిని తొలగించి తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని వారు వేడుకున్నారు. విదుల పట్ల నిర్లక్ష్యంపై ఉపాద్యాయుడికి షోకాజ్ నోటీస్ అందించామని, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి తదుపరి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ పెండెకట్ల క్రిష్టయ్య తెలిపారు.



# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే..

**-పలు శుభకార్యాలకు హాజరు**
**-చిన్నారులను ఆశీర్వదించి-**
**నూతన వ్యాపారాలు ప్రారంభం..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని పలు గ్రామాల్లో శనివారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు శుభకార్యాలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం నూతన వ్యాపారాలను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు వేముల రమణారావు ఎర్రగుంట గ్రామంలో నూతనంగా మామిడికాయల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ప్రత్యేక పూజలు చేసి వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం పెంట్లం పంచాయతీలో తాటి వీరస్వామి చలమమ్మ కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఆ వేడుకకు వచ్చిన బంధువులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, షేక్ గఫార్, బాజీ, వీరబోయిన నాగేశ్వరావు, అహ్మద్, లక్ష్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరావు, సత్యనారాయణ, మహిళా నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా 5వ రోజు శ్రీదేవి వసంతనవరాత్రులు

పాల్వంచ రూరల్ ,సూర్య (మేజర్ న్యూస్ )- మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శ్రీ అమ్మవారి "వసంత నవరాత్రోత్సవములు" 5వ రోజు వైభవముగా నిర్వహించబడినవి. ఉదయం 5.00 గం?లకు నాదనీరాజనం, శ్రీచక్రార్చన, సూర్యనమస్కారములు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, శ్రీ సూక్త పారాయణ, చండీసప్తసతీ పారాయణము, హెూమములు, జపములతో పాటు ప్రత్యేకంగా శనివారం సందర్భంగా ఆంజనేయస్వామివారికి "ఆకుపూజ" నిర్వహించబడినది. అనంతరం మధ్యాహ్నం 2.00 గం॥ల నుండి లక్ష కుసుమాలతో (మల్లెపూలు) "లక్షకుసుమార్చన" నిర్వహించబడినవి. సాయంత్రం 7.30 గం॥ల నుండి నివేదన, హారతి, నీరాజన మంత్రపుష్పము, వేదగోష్టి నిర్వహించారు. అనంతరం భక్తులకు కుసుమార్చన జరిపిన మల్లెపువ్వుల వితరణ జరుపబడినవి. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి. సుదర్శన్, అర్చకులు, ఋత్వికులు, సిబ్బంది. పాల్గొన్నారు.






## జే.వి.ఆర్ ఓసిలో పని వేళలు మార్చాలి

- ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో వినతి పత్రం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు మేనేజర్ (ఆపరేషన్) దుర్గాప్రసాద్‌కు ఫిట్ సెక్రెటరీ రామారావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా గనుల్లో అత్యధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతున్న నేపథ్యంలో పని వేళలు మార్చాలని, అత్యధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతున్న నేపథ్యంలో భారీ యంత్రాలను నడిపే ఆపరేటర్లతో పాటు ఇతర కార్మికులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున గతంలో మార్చిన మాదిరిగానే పనిపై వేళలు మార్చాలని కోరారు. 2023-24 జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన 100 లక్షల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా ఉద్యోగస్తులకు ప్రత్యేక బహుమతి ఇవ్వాలని, ఎన్-1 ప్లేడే పద్ధతిని తీసివేయాలని, మహిళ సోదరీమణులకు సరియైన వసతులు కల్పించాలని , క్వారీలో దుమ్ము ధూళి లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని, నూతన డంపర్లు, డోజర్లు, శవల్స్, గ్రేడర్లు, డ్రిల్స్ కొనుగోలు చేయాలని ఇతర సమస్యలపై సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీలు యెర్ర బట్టి విక్రమార్క , క్రాంతి కుమార్, జాయింట్ సెక్రెటరీ యర్ర భాస్కర నాగ ప్రకాష్, ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ నాయకులు చెన్నకేశవ , కోటి ఐవీ రెడ్డి , అశోక్ , నాగేందర్ , మున్వర్ ఖాన్ , అఫ్సర్ పాషా , సురేష్ , నాగార్జున, లింగమూర్తి, సత్యనారాయణ, కిషన్ , బద్రు, అవుల శ్రీను ఇతర నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.

## దగ్ధమైన ఆటోమొబైల్ షాపును సందర్శించిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో శుక్రవారం రాత్రి దగ్ధమైన ఆటోమొబైల్ షాపును డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. పాల్వంచ బిసిఎం రోడ్డులోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆటోమొబైల్ షాపు యజమాని వెంకటేశ్వర్లు ను ప్రమాద విషయాలు అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తం చేశారు. విద్యుత్ పట్టణ ఏఈ మధు తో మాట్లాడి విద్యుత్ శాఖా ద్వారా నష్ట పరిహారం ఇప్పించేందుకు సిఫారసు చేయాలనీ కోరారు. బాధితుడికి ప్రభుత్వం ద్వారా కూడా పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**-ఈద్గా వద్ద అగ్నిప్రమాదంపై స్పందించిన కొత్వాల**

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలోని ఈద్గా వద్ద శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించగా, మంటలను ఆర్పడానికి ఫైర్ ఇంజిన్ కు ముస్లిం మైనారిటీ నాయకులు కొత్వాల ను సంప్రదించారు. ఆయన వెంటనే కే టి పి ఎస్ జెన్ కో అధికారులతో మాట్లాడి ఫైర్ ఇంజిన్ ను ఏర్పాటు చేశారు. వెంటనే స్పందించిన కొత్వాల ను పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు ప్రసంశించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, చాంద్ పాషా, పాబోలు నాగేశ్వరరావు, చెన్నూరి రాము, గంధం నర్సింహారావు, యాకుబ్, మస్తాన్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.



# మట్టా యువసేనా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**కల్లూరు ఏప్రిల్13(సూర్య న్యూస్):**
మేజర్ గ్రామ పంచాయతీ పరిధి చంద్రుపట్ల రోడ్ లో మట్టా యువసేన ఆధ్వర్యంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ కేంద్రంలో శనివారం ఆరవ రోజు మధిర రోడ్డు డి ఎన్ ఆర్ సెల్ పాయింట్ యజమాని దోసపాటి నాగేశ్వరరావు సౌజన్యంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, మచ్చా వెంకటేశ్వరరావు, దారా రంగ(కాంగ్రెస్ రంగ), షేక్ ఉస్మాన్, యాసా శ్రీకాంత్, నల్లగట్ల కిషోర్ బాబు,పొన్నూరు వెంకటేశ్వరరావు, షేక్ యూసుఫ్, జోనెబోయిన గోపాలరావు, పాపారావు,యువకులు బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, గుమ్మడిదల ప్రవీణ్, కిన్నెర నాగరాజు, కొత్తపల్లి వీరేంద్ర, కంచెపోగు ఉపేంద్ర, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పట్టణ ప్రజలు తరితరులు పాల్గొన్నారు.

# హఫీజ్ కు మంత్రి పొంగులేటి ఆత్మీయ పలకరింపు



**కూసుమంచి : (సూర్య న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు హఫీజ్ ఇంటికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా హఫీజ్ , వారి కుటుంబ సభ్యులు మంత్రికి ఆహ్వానం పలికి అతిథి మర్యాదలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని సన్మానించిన బిషప్ సుదర్శనం



**కల్లూరు ఏప్రిల్13(సూర్య న్యూస్):**
కొత్తగూడెంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ లో బిషప్ సుదర్శన్ రావు శనివారం తెలంగాణ రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్రైస్తవుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పాల్ పీటర్, బాల ప్రసాద్, సుబ్బారావు నాయుడు, కాకి ప్రసాద్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండాలి

- రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్, కేసీఆర్ గారి పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- ? పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరీ సహకారం తో ఖమ్మం లో బీ.ఆర్.యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం
- మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.
- ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విపలం అయింది.
- రైతులకు 25వేల నష్టపరిహారం తో పాటుగా వరి పంటకు రూ. 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి.
- సాగునీరు, తాగునీరు ప్రజలకు ఇవ్వకపోవడం తో పాటుగా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయని కాంగ్రెస్ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి
- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం.

వేంసూరు మండల బీ.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య







**వేంసూరు, 13 ఏప్రిల్**
– తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని అలానే కష్టకాలం లో పార్టీకి అండగా నిలబడుతానని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. శనివారం నాడు వేంసూరు మండలం మర్లపాడు గ్రామం లో బీ.ఆర్.యస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమ్మన్నారు. శాసనసభ ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు లేక రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎకరాకు 25 వేలు పంట నష్టపరిహారం తో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో డిసిసిబి డైరెక్టర్ గోర్ల సంజీవరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి , ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు , జడ్పిటిసి మారోజు సురేష్ , బి ఆర్ స్ పార్టీ ప్రధాన కార్యదర్శి కండె వెంకటేశ్వరరావు , టెలికం డైరెక్టర్ మిరియాల ప్రసాద్ , దొడ్డ వెంకటకృష్ణారెడ్డి , నల్లగొండ్ల అంజిరెడ్డి , గాదె శ్రీనివాసరావు , సొసైటీ అధ్యక్షులు కాటే జమలరావు సహా పలువురు ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు తదితరులు ఉన్నారు

# గోపా సంఘం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క గౌడ్ సంఘీలు కృషి చేయాలి

**–రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ గౌడ్**

**–గోపా పేద గౌడ విద్యార్థులకు , మెరిట్ గౌడ బిడ్డల కోసం సహాయ సహకారాలు అందించాలి**



**(సూర్య న్యూస్):ఖమ్మం**
ఖమ్మం నగరంలో ఓ ప్రైవేట్ హాల్లో గోపా సంఘం ఖమ్మం కార్యవర్గ సమావేశంలో గోపా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు . వివిధ రంగాలలో ఉన్నత పదవిలో ఉన్న గోపా సంఘం సభ్యులు గోపా సంఘం సభ్యత్వం తీసుకుని సంఘానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు . జిల్లాలో , మండలాల్లో , గ్రామంలో గోపా సంఘాన్ని మరింతగా విస్తరింప చేయడానికి తమ వంతుగా కృషి చేయాలని, పేద గౌడ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు . గీత కార్మికులకు వృత్తి పరంగా మరియు రాజకీయంగా , విద్యా , వైద్య మరియు ఆర్థికంగా , సామాజికంగా ఎదగడానికి ప్రతి ఒక్క గౌడ సంగీయులు కలిసికట్టుగా ఉండి సంఘం తోడ్పాటుకు మరియు బలోపేతం చేయాలని అన్నారు . గోపా సభ్యులు యొక్క అభ్యున్నతకు కృషి చేయడానికి ముందుకు వచ్చామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ , గోపా ఉపాధ్యక్షులు , డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్ , తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ , తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్ గౌడ్ , ఖమ్మం గోపా సంఘం సభ్యులు డాక్టర్ నారగాని రాంప్రసాద్ గౌడ్ , మధు గౌడ్ , యాదగిరి గౌడ్ , సుధగాని గోపిగౌడ్ , నరాటి సతీష్ గౌడ్ , మద్దెల మహేష్ గౌడ్ , వీరబాబు గౌడ్ , లింగాల రాంమూర్తి గౌడ్ తదితరులు పాల్గొని గోపా పేద గౌడ విద్యార్థులకు , మెరిట్ గౌడ బిడ్డల కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు

# అధిక మార్కులు సాధించిన దరిపెల్లి కళాశాల విద్యార్థులు


ఎస్.జయశ్రీ


పి.లోకేశ్వరి


ఎం.రాజేష్


ఓ.లోకేష్


ఎన్.శ్వేత


యం. గాయత్రి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)-**
యం.బి.ఏ మొదటి సెమిస్టర్ జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఫలితాలలో దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు త్యుత్తమ ప్రతిభ కనబరిచి అధిక మార్కులు సాధించారు.నిన్న విడుదల చేసిన యం.బి.ఏ మొదటి సెమిస్టర్ (యం.బి.ఏ కళాశాల) మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు యం. గాయత్రి అత్యధికంగా 82% మార్కులు, ఎం.రాజేష్ 74%, ఎస్.జయశ్రీ 67%, పి.లోకేశ్వరి 66%, ఓ.లోకేష్ 65%, ఎన్.శ్వేత 62% మంచి ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా యం.బి.ఏలో జాయిన్ అయిన సామాన్య విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు దరిపల్లి విద్యా సంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఘనత సాధించిన యం.బి.ఏ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరెన్నో మంచి ఫలితాలని సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి కళాశాల విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ డి.కిరణ్, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇంచార్జ్ రవిచంద్ర, ఎంబీఏ విభాగాధిపతి రమ్యశ్రీ, ఎంబీఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, కళాశాల సిబ్బంది ప్రసన్న, పుల్లయ్య, రాజా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి అభినందనలు తెలియజేశారు.

# ఖమ్మంలో కమలం వికసించడం ఖాయయం- అభయ్ పాటిల్

## -కార్యకర్తలే దేవుళ్ళుకాటిపల్లి







**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
దేశంలో మోడీ ప్రభంజనం బలంగా ఉందనీ, తెలంగాణలో గెలిచే 12 సీట్లలో ఖమ్మం కూడా ఉందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ చెప్పారు. ఖమ్మం పట్టణ శివార్లలో జరిగిన పార్లమెంటు బూత్ సమ్మేళనానికి శనివారం అభయ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మంలో ఈ సారి ఖమ్మం లో కమల వికాసం ఖాయమన్న ఒక్క మాట చెప్పడానికే ఇక్కడకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన రెండున్నర వేల మంది బూత్ కార్యకర్తల చప్పట్ల మధ్య ఆయన ప్రసంగించారు. అప్పటి ముఖ్యమంత్రి కే సీ ఆర్ ను, ఇప్పటి సీ ఎం రేవంత్ రెడ్డి ని కామారెడ్డిలో ఓడించిన కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ – హైదరాబాద్ లో మాధవీలత తో పాటు ఖమ్మంలో వినోద్ రావు కూడా బీజేపీ విజేతల జాబితాలో ఉంటారని చెప్పారు. బూత్ కార్యకర్తలు తమ కోసం తాము రాజకీయాలు చేయాలని, పార్టీకి సేవ చేస్తున్నట్లు భావించకుండా కష్టపడాలని హితవు పలికారు. ఇప్పుడు కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి అవకాశాలు వస్తాయని చెప్పారు. జనానికి ఎల్లప్పుడూ అండగా ఉంటే, ప్రజల మధ్యనే ఉంటే వారే ప్రేమతో ఆదరిస్తారని చెప్పారు. పార్టీ కార్యకర్తలు పెట్టిన భిక్షే తన ఎం ఎల్ ఏ పదవని అన్నారు.ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రసంగిస్తూ– ప్రతి కార్యకర్త మోడీ సైనికుడిగా గట్టిగా పనిచేసి ఆయన కోరుకున్న 400 సీట్లలో ఖమ్మాన్ని చేర్చాలని కోరారు. వచ్చే 30 రోజులు ప్రతి కార్యకర్త శ్రమించి తనను ఆశీర్వదించాలని కోరారు.
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ– కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఘోరంగా విఫలమయిందని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల ఉసురు ఆయనకు తగులుతుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు నాయకులు ఈ సందర్భంగా పార్టీలో చేరారు.ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ విస్తృత కార్యకర్తల సమావేశంలో మార్తినేని ధర్మారావు (క్లస్టర్ ఇంచార్జ్), శ్రీకాంత్ (పార్లమెంట్ ప్రభారీ), కొండపల్లి శ్రీధర్ రెడ్డి (రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు), గల్లా సత్యనారాయణ (భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు), శ్యాం రాథోడ్ (కార్యదర్శి) రంగా కిరణ్ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు) కూడా ప్రసంగించారు. అసెంబ్లీ కన్వీనర్లు, మోర్చాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నలంద స్కూల్ ను సందర్శించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** నగరంలోని యుపీహెచ్ కాలనీలో ఉన్న నలంద స్కూల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. మంత్రి తుమ్మలకు స్కూల్ కరస్పాండెంట్ కుడారపు సూరిబాబు–ఉషా మాధురి, దంపతులు, కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ, తన గెలుపులో తన వంతు పాత్ర పోషించినందుకు సూరిబాబును అభినందించారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని ఆకాంక్షించారు. అనంతరం నలంద స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార విందులో అల్పాహారం సేవించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట ఫేమా కన్వీనర్, ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పాఠశాల యాజమాన్య సభ్యులు అశోక్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్.టి.ఎస్.ఓ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య పాఠశాల




**ఖమ్మం (సూర్య బ్యూరో):** పట్టణంలోని మామిళ్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన ఫైనల్ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. ఈ ఫలితాల్లో మామిళ్లగూడెం బ్రాంచ్ కి చెందిన 233 మంది పిల్లలు ఎంపికయ్యారు ఇందులో ఎనిమిదో తరగతి విద్యార్థి శృతి రెండో బహుమతి (స్మార్ట్ వాచ్ ) ఐదో తరగతి విద్యార్థి తనుశ్రీ మూడో బహుమతి (స్మార్ట్ వాచ్ ),ఏడో తరగతి విద్యార్థి సహస్ర ఐదో బహుమతి (గిఫ్ట్ బాక్స్ )గెలుచుకోవడం జరిగింది .మిగిలిన విద్యార్థులకి స్పెషల్ అండ్ కన్సోలేషన్ బహుమతులు ,మెడల్ మరియు సర్టిఫికెట్ గెలుచుకోవడం జరిగింది .డైరెక్టర్ శ్రీ విద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వారి ప్రతిభను చాటడంలో కృతకృత్యులయ్యారని, ప్రతి పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం చేతన్, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రిన్సిపాల్ నీరజ, డీన్ రామ్ ప్రైమరీ ఇన్చార్జ్ సుకన్య, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ మానస , విద్యార్థులు పాల్గొన్నారు

# బస్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**తిరుమలాయపాలెం :సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలా యపాలెం మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా హైదర్ సాయిపేట గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

# అంబేద్కరా..నా యుద్ధం ఎవరిపై....?



## -కష్టాలకు,కన్నీళ్లకు రిజర్వాయర్లము...
## -బుడుగులో ముంచుతున్న ఆధిపత్య బడుగులు
## -సామాజిక సమానత్వం సాధ్యమేనా.."

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మానవుని జీవితం తాత్కాలికమని,రాజ్యాంగ చట్టం శాశ్వతం అంటూ తన ఆరోగ్యం క్షీణిస్తున్న నిమ్న జాతులకు అవసరమైన రక్షణలను కల్పించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ఎన్నో కష్టాలను భరించి రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల పాటు శ్రమించి 395 అధికరణలు,8పట్టికలతో( ప్రస్తుతం12) కూడిన రాజ్యాంగాన్ని నిర్మాణం చేసి,ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా కార్మికుల,కర్షకుల పాలనతో కూడిన నిజమైన సమసమాజ స్థాపన ఒకనాటికెట్కనా నా జాతి ప్రజల ద్వారానే భారతదేశంలో ఏర్పడుతుందనే ఆశాభావంతో ప్రతి ఒక్కరికి వజ్రాయుధం లాంటి సమానమైన ఒకే ఓటు ఒకే విలువ అనే ప్రాతిపదికన ఓటు హక్కును కల్పిస్తే,నేడు నీ ఆశయ సాధనకు తూట్లు పొడుస్తూ ఆర్థిక బలమున్న కొన్ని వర్గాలకు అమ్ముడుపోతూ జీవనం కొనసాగిస్తున్న మమ్మల్ని క్షమించు అంబేద్కరా..కోరిన కోర్కెలివ్వని కనిపించని దేవుడికంటే మేము కోరకుండానే మా జీవిత రాతనే మార్చి సమాజంలో తలెత్తుకు బతికేలా బ్రతుకు నిచ్చిన భగవంతుడి కంటే మిన్నయైన ఓ అంబేద్కరా నీవందించిన ఫలాలను జాతిలోని కొంతమందికి మాత్రమే తరతరాలుగా వినియోగించుకుంటూ ఉన్నత శిఖరాలకు వెళ్లినా,తమ తోటి సోదరులు నీవు కల్పించిన ఫలాలకు దూరమై వివక్షకు గురవుతూ నేటికీ దీన స్థితిలో ఉన్నా పట్టించుకోకుండా తన స్వలాభానికి మాత్రమే వినియోగించుకుంటు,నీవు కలలు కన్న రాజ్యాధికారానికి నానాటికి కళ్లముందే దూరమవుతున్న చేసేదేమీ లేక బ్రతుకు బండిని కొనసాగిస్తున్నా,మా హక్కుల కోసం మా యుద్ధం ఎవరిపై చేయాలో అర్థంగాక అయోమయ స్థితిలో ఉన్న మమ్ము క్షమించు అంటూ బ్రతుకు నిచ్చిన అంబేద్కర్ను వేడుకుంటున్న ఒక మిత్రుడి ఆవేదనపై సూర్య ప్రత్యేక కథనం:- అంబేద్కర్ తన జీవిత ప్రయాణంలో ఎదురైన కొన్ని సంఘటనల ఆధారంగా, అప్పటికే ప్రజలు తాము చేసే వృత్తుల ద్వారా రెండుగ్గా చీలిపోయి బలమైన కుల వ్యవస్థ ఏర్పడిన తరుణంలో రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమానమైన ఓటు హక్కును కల్పించవచ్చు కానీ,ప్రతి వ్యక్తికి సమానమైన విలువ ఇవ్వటంం సాధ్యపడదు కావున అది సిద్ధించాలంటే రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను సద్వినియోగం చేసుకొని సామాజిక సమానత్వం సాధించినాడు, ప్రతి ఒక్కరికి సమాన విలువతో పాటు,కులరహిత సమాజం ఏర్పడుతుందని ఆశించాడు. 7దశాబ్దాల స్వతంత్ర భారతంలో పాలకవర్గాలు రోజురోజుకి రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ వైపు అడుగులేస్తురీ ముందుకు పోతుంటే ఈ దుస్థితిని ఆనాడే గమనించిన అంబేద్కర్ నిమ్న జాతుల దాస్య విముక్తికి రాజ్యాంగ చట్టం ద్వారా సంక్రమించిన హక్కులను రాజకీయమైన శక్తి ద్వారానే నిమ్నజాతులు సద్వినియోగపరుచుకోవాలని సదుద్దేశంతో పాలకవర్గానికి, ప్రతిపక్షానికి మధ్య నిమ్న జాతులు సంఘటితమై ఇరుపక్షాలను ఎదిరించే శక్తిగా మారాలని సదుద్దేశంతో ఆనాడు అంబేద్కర్ మూల సూత్రమైన " బ్యాక్ టు సొసైటీ, పే టు సొసైటీ " అనే ఆలోచనలతో రిజర్వేషన్లు కేటాయిస్తే,నేడు అంబేద్కర్ ఆలోచనలకు తిలోదకాలిస్తూ ఎవరైతే రాజ్యాంగం ద్వారా తొలి తరంలో ఫలాలను అందుకుంటున్నారో,నేటికీ వారి తరతరాల వారు మాత్రమే ఫలాలను అనుభవిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకుంటున్నారు. తమ బ్రతుకు చిత్రాలు మారాలంటే ఒక విద్యతోనే సాధ్యమని గ్రహించిన అంబేద్కర్ అందరికీ సమానమైన విద్య అందిన నాడే తన ఆశయం నెరవేరుతుందని కలలు కన్నాడు. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులతో నేడు ప్రజాప్రతినిధులుగా సర్వ సుఖాలను అందుకుంటున్న ప్రజాప్రతినిధులు తమ జాతి బిడ్డలు చదివే ప్రభుత్వ పాఠశాలల దుస్థితి నానాటికీ దిగజారుతుంటే కనీసం ప్రశ్నించడానికి కూడా సాహసం చేయలేకున్నారు. నేడు దేశంలో ఎంతోమంది నిమ్న జాతుల వారు అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తమకు అందించిన ఫలాలకు దూరంగా వివక్షతకు గురై జీవనం కొనసాగిస్తున్నా,కష్టాలకు,కన్నీళ్లకు రిజర్వాయర్లా మారి బ్రతుకు పోరును చేస్తున్నా,రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ఉన్నత స్థానాలకు చేరిన భారతదేశ పాలకులు ఎందరో ముఖ్యమంత్రులు,పార్లమెంటు సభ్యులు,శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు,ఉన్నత స్థానాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు తమ జాతి ప్రయోజనాల కోసం కనీసం రిజర్వేషన్ను వదులుకోని తమ జాతిలో మరికొంతమందిని ఉన్నత శిఖరాలు చేర్చి,అంబేద్కర్ కలలు కన్న సామాజిక సమానత్వంతో కూడిన రాజ్యాధికారాన్ని సాధించే దిశగా అడుగులు వేయటానికి కూడా నేడు సిద్ధంగా లేరని అంటున్నారు. దీంతో అట్టడుగు స్థాయిలో ఉన్న బడుగులను ఆధిపత్య బడుగులె బుడుగులో ముంచుతూ అవకాశాలు అన్ని కొల్లగొడుతుంటే నాకేదీ రిజర్వేషన్ అని తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ నీవు ఏదైతే ఆశించి రాజ్యాంగ నిర్మాణంలో హక్కులను కల్పించి ఫలాలను అందిస్తున్నావొ అది కొంతమందికి మాత్రమే సొంతమై దశాబ్దానికొకసారి రిజర్వేషన్ను పొడిగించుకుంటూ,మా జీవితాలను మార్చామనుకుంటున్న పాలకులపై మేము యుద్ధం చేయాలా? లేక పాలకుల అడుగులకు మడుగులు ఒత్తుతూ తమ జాతి బిడ్డల భవిష్యత్తును పణంగా పెట్టి,తాము మాత్రమే రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరి ఆర్థిక బలంతో కూడిన అగ్రవర్ణాలతో జత కూడి తమ బతుకులతో చెలగాటమాడుతున్న వారికే మరలా తమ విలువైన ఓటు ముద్రను వేసి గెలిపించి చట్టసభలకు పంపినందుకు మమ్ము క్షమించు అంబేద్కరా అని వేడుకుంటున్నారు. నీవుకలలు గన్న స్వరాజ్యం కళ్లముందే నానాటికీ దూరమవుతున్న మా హక్కుల కోసం మేం ఎవరితో యుద్ధం చేయాలో అర్థంకాక మౌనంగా ఉంటున్న మమ్మల్ని క్షమించు అంబేద్కరా అంటున్నారు. అంబేద్కర్ కలలు కన్న స్వరాజ్యం సిద్ధించాలంటే రాజ్యాంగ హక్కుల ద్వారా సామాజిక సమానత్వంతో కూడిన స్వరాజ్యం ఏర్పడాలని వారు కోరుకుంటున్నారు.



## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి



**సూర్య మేజర్ న్యూస్:-**

ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అంబేద్కర్ నవ భారత రాజ్యాంగ నిర్మాత అని భారత దేశంలోని ప్రజలందరి యొక్క శ్రేయస్సు కోసం సౌభ్రాత్రులతో భావన పెంపొందించడం కోసం రాజ్యాంగ నిర్మాణం చేసిన మహనీయుడని వారి మార్గము సదా అనుసరించదగినదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణం కోసం కృషిచేసిన మహనీయులు అందరికీ నాయకుడిగా రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడిగా సేవలందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో హర్షించదగిన విషయమని ప్రభుత్వ ప్రేరణతో ప్రజలందరూ అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలని శాంతి సహనము మొదలైనటువంటి ఉత్తమ లక్షణాలతో జాతి అంతా ఉత్తములుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే అందరికీ ఆదర్శ ప్రాయుడు

### -పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి
### - టి.ఎస్.ఎం.హెచ్.డి రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఖమ్మం వైరా రోడ్ లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పుట్టినరోజు 1827 ఏప్రిల్ 11 సందర్భంగా బహుజనులందరికీ ఇవే తెలిపారు. 198 వ జయంతి ఉత్సవ శుభాకాంక్షలు శబోధిసత్వ బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గతన ముగ్గురు గురువుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే కూడా ఒక గురువుగా స్వీకరించారనీ పూలే అంబేద్కర్ ల భావజాలం కలిసిందే అంబేద్కరిజం అని, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సహకారం తోడు... మాన్యవర్ కాన్సిరాం ఆచరణ కూడా... ఇంకా బుద్ధిజంతో సహా నేటి భారత రాజ్యాంగం మన విముక్తికి తొలిమెట్టు ముఖ్యమైనది అని తెలిపారు . మరువకు సుమ...పైన వాటిని సాధించడమే ఆచరించటమే నేటి మహాత్మ పూలే నిజమైన వారసుల కర్తవ్యం అని,విద్య అంటే కేవలం చదవటం రాయటం మాత్రమే కాదు సామాజిక స్పృహను కూడా కలిగి ఉండటంఅని పేర్కొన్నారు. ముఖ్యంగా ఓబీసీ సమాజమా మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ధర్మచక్రాన్ని ముందుకు నడిపించాలని కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగ మహిళ రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కనకపొడి వీరస్వామి మాదిగ జిల్లా నాయకులు వెంకన్న మాదిగ కొమ్ము రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.